పెద్ద చిన్న విద్యున్మోటార్లను, కంట్రోల్ గేర్లు మొదలయిన వాటిని యిది ఉత్పత్తి చేస్తూంది. భారత పరిశ్రమలకే గర్వ కారణమైన దీనిని నిర్మించడానికై సోవియటు యూనియను విద్యుదింజనీరింగ్‌లో, అతి నవీన సాంకేతిక విజ్ఞానాన్ని అందజేసింది.

దేశ ఔషధ పరిశ్రమలో హృషికేశ్ మందుల ఫ్యాక్టరీ కీలక పాత్రను నిర్వహిస్తూంది. ఆంటీ బయోటిక్ వుత్పత్తులన్నింటికీ అతి నవీనములయిన చారలను సోవియటు సరఫరా చేస్తుంది.

సోవియటు సహకారం ఫలితంగా విదేశీ కంపెనీల గుత్తాధికారం భగ్నం చేయబడింది. విదేశీ మారక ద్రవ్యం అధికంగానే పొదుపయింది. ప్రాణదాయిక ఔషధాలకై విదేశీ మార్కెట్లపై ఆధారపడవలసిన స్థితి తొలగింది. ఆంటీ-బయొటిక్ మందుల సాంకేతిక విజ్ఞానానికి మంచి ప్రాతిపదిక ఏర్పడింది.

★

ఒకడు.—నాభార్యకి ఇంగ్లీషు మాట్లాడడం, డాన్సుచేయడం, సంగీతం అన్నీ తెలుసోయ్!

మరొకడు.—అయితే నీకు నళపాకం బాగా తెలుసన్నమాట!

డి. సాంబమూర్తి, విజయనగరం.

♦ ♦ ♦

రోగి.—మీరు నామీద చూపిన దయను ఎలా తీర్చుకోగలను?

డాక్టరు.—వెంటనే నా బిల్లుకు డబ్బిచ్చి.

—టి. హనుమంతరావు, బెంగళూరు.

★

# మంచు తెరలు

* రచన : శ్రీ ఎన్. కె. రాజేశ్వరరావు *

"ఏమిటి నువ్వు అంటున్నది రాధా?"

"పెండ్లి నిలిచిపోయింది అంటున్నా" ఇందులో ఏం ఆశ్చర్యం వుంది? అలా తెల్లపోతున్నావ్? తాపీగా అడుగుతూ కూర్చుంది రాధ. మాలతిని బలవంతంగా కూలపెట్టింది.

మాలతి కొంతసేపు రాధవేపు చూస్తు కూర్చుండి పోయింది. లోపలినుండి వచ్చిన కనకమ్మ నిట్టూర్చుకున్నది "అవును తల్లీ" దాని పెండ్లి ఆగిపోయింది. కాలం కర్మం కల్సిరావాలమ్మ దేనికయినా..."మన్నించండి అంటు, తప్పక రమ్మని రాసిందని మా డాక్టరు గార్ని బ్రతిమాలుకుని ఒక్కవారం శెలవు గ్రాంటు చేసుకుని వచ్చాను, పెండ్లి ఆగిపోయింది అంటే..."

అర్ధోక్తిలో అందుకుంది రాధ. "ఈ మధ్యతరగతి మగువకు పెండ్లి ఎలా అవుతుందా అనేదే సమస్య" మై డియర్ మాలతీ! "నాకు పెండ్లి కాకపోతే మానె; ఈ పెండ్లి కొడుకుల బేషరతులకు నేను ఆహుతికాకుండా వుంటే చాలు" అన్నది. ఇదీ వరస మాలతీ! రాధ స్వభావం నీకు తెల్సుకదా! వాళ్ళ నాన్న పోయిందే దీనికి దురదృష్టం పట్టుకొన్నది. ఏదో పెండ్లి కుదిరిందికదా అనుకున్నాను, అదీ మాసిపోయింది. కనకమ్మ కన్నీళ్ళతో లోనికి వెళ్ళిపోయింది.

"ఏదో బట్టలు మాసినట్లు అమ్మ బాధ పడుతున్నది. అదే నయం! డోభీకి వేస్తే

LPC



ఎల్. పి. సి.

మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

______ : వివరములకు : ______

Grams' "NAIDUBROS" Phone: Office: 22409 Works; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

శుభ్రం అవుతుంది, ఈ మనుష్యులని శుభ్రంగా ఉతికిపెట్టే ఢోభి ఎక్కడున్నాడో?" నవ్వుతూ అన్నది రాధా. మాలతి నిట్టూర్చుకున్నది. "ఎంత నిబ్బరంగా తమాషాగా మాట్లాడుతున్నావే రాధా? అసలేమైంది" అనడిగింది,

అసలు వడ్డీ అంటూ ఎక్కడుంది? చేతికి అయిదు, అలంకారానికి అయిదు, పెండ్లికి అయిదు, లాంఛనాలకు ఆయిదు...ఇలా నా పెండ్లి వేలంపాడి పాతిక వేలుకు పయిగా పాడడం జరిగింది. పాతిక వందనుకూడ బెట్టగలిగాను నా ఉద్యోగపు కాలంలో! అవి ఇస్తాను నీకు. అలంకారాలకు, పెండ్లికి ఏదో తిప్పలు పడుతాను అంటె సరే అన్నారు. కానీ మధ్యలో మా ఇంటికి మూడో ఇంటి శర్మ మామయ్య లేదూ? ఆయన డబ్బుకు గడ్డి తింటారని ఆ వరుణ్ణి పది వేలకు ఆశపెట్టి హుష్ కాకి అని ఎగరేసుకుని పోయాడు. ఆదే ముహూర్తానికి అ ఇంటి నిర్మలకు పెండ్లి అవుతుంది.

"అదీ నీ స్నేహితురాలే గనుక నువ్వు అక్కడికి వెళ్ళి ప్రజెంటేషన్లు సమర్పించుకుని భోంచేసి వచ్చేయ్" అని అంది మాలతి. ఆ మాటకి దుఃఖం ముంచుకురాగా రాధ గిర్రున పడక గదిలో మంచం మీద పడిపోయింది వెక్కిళ్ళు మింగుతూ.

"రాధా! ఎంత బాధపడుతున్నావు? నన్ను అనుమానిస్తున్నావు" అంటూ మాలతి కూడా వచ్చి రాధనోదార్చ సాగింది. బాగుందే రాధా! నీ కోపం మాలతి మీద చూపెడుతున్నావు! అది నీ గ్రహచారం... వూరుకో!. అటువంటి మొగుడు నీకు, రాకుంటే మానే. డబ్బుకు గడ్డి తినే మనిషి అన్నది కనకమ్మ బాధగా. రాధేం చేస్తుంది? సంఘంలో చీడపురుగులు సంసారాలనే దోలి చేస్తుంటే...అయినా ఆ శర్మగారికి సిగ్గుండాలి! పెండ్లి కుదిరినప్పుడు ఇలాంటి మోసం చెయ్యొచ్చా! పైగా మీ కుటుంబ శ్రేయోభిలాషి ఆన్నది కోపంగా మాలతి.

ఆయన్ను అని. లాభం ఏముందమ్మా మన

ఖర్మ! "రాధా నీ కార్యక్రమం ఏమిటి" సూటిగా అడిగింది మాలతి. ఏముంది? మళ్ళా ఉద్యోగం! మళ్ళీ జీవితం...మళ్ళా ఇంకొకడు దొరకుతాడా అని వేట...రాధా నవ్వింది పిచ్చిగా. అలా అనకే, నేనొక తమాషా చేస్తాను సరా! "వరుడు రవి నాన్నగారు మా నాన్నగారికి బాగా ఫ్రెండు అని చెప్పారు. ఈ శర్మగారి చేతికి టెంకాయ చిప్ప అందిస్తా చూస్తుండు అని అంది మాలతి. "వద్దు మాలతి! మనంకూడా తెల్సి తెల్సి జీవితాలతో ఆడుకో కూడదు. అప్పుడు వాళ్ళకూ మనకూ ఏం భేదం చెప్పు" ఆడుకోవడం వాళ్ళకు బాగుందా? తప్పుచేస్తే శిక్ష తప్పదు నేవస్తా అని వెళ్ళి పోయింది మాలతి. కడపదగ్గరికి పోయి తిరిగి చూచి "నిర్మల ఇంటికి, పెండ్లికి" అన్నది. వద్దు మాలతి అంటె గుడ్ బై! అంటూ వెళ్ళి పోయింది విసవిసా.

♦ ♦ ♦

"అమ్మ" అని కేకేస్తు వచ్చింది రాధ హడావుడిగా. ఏమిటి అని ఖంగారుగా వచ్చింది కనకమ్మ పప్పు గరటితో సహా. నిర్మల పెండ్లి తప్పిపోయింది! ఆం...అని ఆశ్చర్యపోయింది కనకమ్మ. దీన్నే అమ్మా మశ్చన్యాయ మంటారు. అంటే చిన్న చేపను పెద్ద చేప తింటూందట. "కట్నం అర లక్ష ముడుతున్నది ఆ వరునికిప్పుడు" అని నవ్వసాగింది రాధ. కనకమ్మ గరిటె అక్కడ పెట్టి ముక్కు మీద వేలేసుకుంది. ఏం మనుష్యులురా భగవంతుడా! ఇలాకూడా వుంటారా? మాలతి మొత్తానికి సాగించిందే!

అవునమ్మా "శర్మగారెక్కడ! చలపతిరావెక్కడ" అయినా ఇది పాపంకాదు కాబోలు! శర్మగారిని తిట్టిందికదా మాలతి! ఆ పిల్ల చేసిన ఘనకార్యం ఏమిటి? మనకెందుకే, నీలాగే ఏడుస్తూంటాడు ఆ శర్మ! పాపం మాలతికన్నా పెండ్లి జరగనీ...రాధ వుత్తరం అక్కడపెట్టి లోనికి నడిచింది, రామ రామ ఇదేం కలి కాలంరా దేవుడా! అన్నది కనకమ్మ.

అవును చెల్లెమ్మ, నీకు ద్రోహం చేయాలని చూసాను, కాకపోతే ఒక వీధివాళ్ళంకదా! నాకెందుకాదుర్బుద్ధి పుట్టింది చెప్పు? దేవుడు చక్కగా బుద్ధి చెప్పాడు నాకు. అయినా ఈ డబ్బు అనే గడ్డితినే మనిషి నీకూ నాకూ అల్లుడు కాకుండా పోయినందుకు సంతోషపడతాం అంటూ వచ్చాడు శర్మ పేలముఖంతో.

కూర్చో అన్నయ్యా, ఏదో సిన్మాలో జరిగినట్లుంది. "చలపతిరావుగారు అర్థలకారం ఇస్తున్నట్లున్నది" కనకమ్మ అన్నది.

ఇచ్చుకోనీ...డబ్బాశ పట్టినవాడు ఒప్పుకుంటాడు! వస్తానమ్మా, నన్ను మన్నించు. మీ వదిన నిన్ను క్షమాపణ కోరి రమ్మని ఒకటే ఆరుస్తుంటే వచ్చాను. వస్తా తల్లి అని వెళ్ళిపోయాడాయన.

ఉ! ఉ!!...ఇప్పుడు జ్ఞప్తికొచ్చింది కాబోలు ఒకే విధివాళ్ళమని! రాధ గునుగుతూవచ్చింది. పోనీలే "పెద్ద బ్రాహ్మడు" అని నవ్వుకొంది కనకమ్మ. ఆమెకెందుకో కొంచెం శాంతిగా వున్నట్లున్నది. ఆ నిర్మలకన్న మూడేళ్ళు పెద్దదే రాధ. ఇద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు. "అమ్మా ఆఫీసుకు పోయివస్తా" అని వెళ్ళి పోయింది రాధ,

♦ ♦ ♦

మాలతి ఆశ్చర్యంతో చూచింది రాధను.

అవును నేనే ఎల్లుండి ముహూర్తం పెట్టుకొని

ఇక్కడికి వచ్చాను అని ఆశ్చర్యపోతున్నావు కదూ! పెండ్లికి నిన్ను వెంటబెట్టుకుని పోదామని వచ్చాను. అంటే బాగుందా, ఉస్సురని కూచుంది మాలతి. అమ్మా, నేను రాత్రి ఎక్స్‌ప్రెస్సుకు బయలుతేరుతామని అనుకొంటున్నాము, నువ్వే వచ్చావు సంతోషం! అమ్మ గుడికి పోయింది అని తనూ కూచుంది రాధ. నీ పెండ్లికోసం ఒక్కవారం శెలవు పెట్టాను మాలతీ! మాలతి నవ్వడం ప్రారంభించింది. రాధ విస్తుపోయి చూసింది.

ఎవరికే పెండ్లి? నాకా...ఆగడ్డితినే మనిషి. ఒక లక్షకి అమ్ముడుపోయాడు. మా నాన్న అర లక్షగా ఇస్తానన్నాడు. రాధకు నవ్వొచ్చింది. ఆం అయితే నీ పెండ్లి...

ఆగిపోయింది. కామేశ్వరరావని పెద్దబిజినెస్‌మేన్...ఏకైక వారసరాలు 'చంచల' అని ఆ అమ్మాయిని పెళ్ళాడుతున్నాడు ఆ వరుడు. కట్నం ఒక లక్ష.

బాబోయ్ అదేం వరుడే అని ఫక్కున నవ్వింది రాధ. మాలతి పెద్దగా నవ్వుతోంది. వరుడంటే వరుడు. చంచల నాకు తెల్సు, పోనీ ఆపిల్ల పెండ్లి అన్నా జరగనీ నాన్న అన్నాను. 'ఇందులో మోసం లేదుగా' రాధా నవ్వడం ఆపి అన్నది. వుంది ఏం? నిముషానికి ఒక్క చొక్కా మారుస్తున్నట్లు ఈ కట్నాలవల్ల పెండ్లిని మార్చుకుంటాడా వరుడు. బాంబే నుంచి కామేశ్వరరావు అనే కోటీశ్వరుడు వుత్తరం రాస్తున్నట్లు రాసాను తమ అమ్మాయి చంచలని పెండ్లాడవలసిందిగా కట్నం లక్ష అని —మా నాన్నదగ్గర, ప్లేటు ఫిరాయించాడు. అటువంటి వాణ్ణి నువ్వు, నిర్మలా... నేనూ పెళ్ళాడలేదని అనడంలో నష్టమూ లేదు.

మాలతి నవ్వడం ఆపి చెప్పింది బుద్ధిగా. అయితే ఈ చదరంగంలో పావుగా తోసావు. అవును అసలుంటేగా ఆ అడ్రెస్! రాత్రికి రాత్రి ప్లేనెక్కిపోయి బాంబే అంతాచుట్టి చూసివచ్చారు కాని నిమ్మదిగా...మాలతి నవ్వింది, పెద్దగా నవ్వింది, నవ్వసాగింది రాధతోకల్సి. ఇంతలో కనకమ్మ గుడినుంచి వచ్చి సంగతులు తెలుసుకున్నది. అయ్యో రామ ఎంతటి మూర్ఖుడు ఆ వరుడు? 'నిలిచి నీళ్ళు త్రాగడం మంచిది పరుగెత్తి పాలు తాగుతారా' అన్నది.

మన కెందుండి! రాధకు మంచి వరుణ్ణి చూసాను. మా డాక్టరుగారికి ఇంకా పెళ్ళి కాలేదు. చక్కటి పిల్లను చూడమన్నారు. మీ రేమిచ్చినా తీసుకోగలరు. మాలతి అసలు రహస్యం చెప్పింది. రాధ ప్రశ్నార్థకంగా చూసింది. మాలతి నవ్వి 'అవును రాధా! మా డాక్టరు నిన్ను ఎప్పుడో చూసాడట అన్నది. రాధ ఏదో అనాలని నోరు తెరిచింది. మాలతివారిస్తు 'నేను డాక్టర్ దగ్గర నర్సు మాత్రమే నన్ను ఆయన ప్రేమించలేదా అని అడగాలనుకొన్నావు లేదూ? హాబీకోసం నేను ఉద్యోగం చేస్తున్నాను, అంతె, నాకు మా నాన్న పెండ్లి నిశ్చయంచేసారు. వరుడెవరో తెలుసా? అని అడిగింది రాధ బుగ్గపైచిటిక వేసి.

'ఎవరమ్మా చెప్పు' అన్నది కనకమ్మ నవ్వుతూ. 'మా బావ' ఫారిన్ నుండి వస్తున్నాడు ఈనెలలో. లక్కీ ఫెలో రాధ ఆనందంగా అన్నది. 'నువ్వూను ఫారిన్ వెళ్ళాలమ్మా' మాలతీ నువ్వు నిజంగా ఒక దేవతపుతల్లి అన్నది కనకమ్మ ఆనందభాష్పాలు తుడుచుకుంటూ.

ప్రతివారి జీవితంలో మంచు తెరలు పడుతూంటుంది. అంతె కోరికలనుచూసి అందులో తడిసి పడిపోకూడదు. ధైర్యమనే వెలుగు కిరణంలో దాన్ని ఎదుర్కోవాలి.